
NANDINEE FILMS
పండంటి
సంసారం
స్క్రీన్‌ప్లే-దర్శకత్వం: పి. చంద్రశేఖరరెడ్డి బి.ఎ.
సంగీతం: కె.వి. మహదేవన్
నిర్మాతలు: జె.ఎ. రామసుబ్బయ్య
జి. ఈశ్వరయ్య
కుమారస్వామి పిక్చర్స్
KalaMandir

సాంకేతిక నిపుణులు

కథ	– పి. లలిత
మాటలు	– కె. అప్పలాచార్య
పాటలు	– ఆచార్య ఆత్రేయ, అప్పలాచార్య
నేపధ్యగానం	– పద్మశ్రీ భానుమతి, సుశీల, బాలసుబ్రమణ్యం, జానకి
నృత్యం	– పసుమర్తి కృష్ణమూర్తి, కె. యస్. రెడ్డి
ఫొటోగ్రఫీ	– కె. సుఖదేవ్
ఎడిటింగ్ సూపర్‌విజన్	– ఎన్. ఎస్. ప్రకాశం
ఎడిటర్	– కె. గోపి
కళ	– పి. వెంకటరావు
అసోసియేట్ డైరెక్టర్	– పి. బ్రహ్మానందరావు
దుస్తులు	– కె. సూర్యారావు
మేకప్	– నారాయణ
స్టిల్స్	– యం. కృష్ణమూర్తి
పబ్లిసిటీ డిజైన్స్	– కళామందిర్ (నిరంజన్)
పబ్లిసిటీ కన్సల్టెంట్సు	– ఎస్‌కెఎస్ పబ్లిసిటీస్, విజయవాడ
ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్	– జి. వి. కృష్ణారావు
ఆఫీస్ మేనేజర్	– బి. కోనేరిరావు
ప్రొడక్షన్ అసిస్టెంటు	– పి. విజయకుమార్
స్టూడియోలు	– వాహిని, శారద

స హా య కు లు

దర్శకత్వం	– కె. సత్యం జి. వెంకట్రామిరెడ్డి
సంగీతం	– పుహళేంది
కళ	– కుప్పుస్వామి
మేకప్	– రాఘవయ్య, ప్రసాద్
దుస్తులు	– క్రిష్ణ, నూకరాజు, సూర్యారావు
ప్రొడక్షన్	– రోశయ్యనాయుడు
జూనియర్ ఆర్టిస్ట్స్ సప్లయర్	– శరభయ్య
అవుట్‌డోర్ యూనిట్	– శారదా ఎంటర్‌ప్రైజెస్
సెట్ ప్రాపర్టీస్	– నియోఫిల్మోక్రాఫ్ట్స్

శ్రీ పద్మనాభ, విజయవాడ-2.

పండంటి సంసారం

- కథ -

లోకంలో మనిషి కోరుకునేది సుఖం, శాంతి. డబ్బుతో అవి కొనుక్కోవచ్చని చాలామంది భ్రమపడతారు కానీ - కలతలు లేని కాపురం కళకళలాడే పిల్లలు ! వాళ్ళని బాధ్యతగా చూసుకునే చల్లటి తల్లివున్న పండంటి సంసారంలోగల సుఖశాంతులు మరెక్కడా వుండవు !

రామచంద్రరావు, ధనలక్ష్మిలది అన్యోన్య దాంపత్యం చల్లగా సాగుతున్న పండంటి సంసారం వారిది. జయంతి, వాసంతి, రాజు వారి సంతానం. వాసంతి, రాజులు ఆధునిక నాగరికత మోజులోపడి బాధ్యత లేకుండా పెరుగుతున్న పిల్లలు తులసి వనంలాంటి ఆ సంసారంలో గంజాయి మొక్కల్లాంటి వ్యక్తులు, ధనలక్ష్మి అల్లుడు రఘు, మేనేజరు గురవయ్యలు ప్రవేశించి జల్సాలకు ఖుషీలకు అందిన డబ్బును అందినట్టుగానే దుబారాగా ఖర్చుపెట్టటం మొదలుపెట్టారు. చేతికి పైకం చిక్కని సమయంలో భార్య మెడలోని నగలను బలవంతంగా తీసుకోవడానికికూడా వెనుకాడని వ్యక్తి రఘు. విషయాలు గ్రహించిన ధనలక్ష్మి వారిని అదుపులో పెట్టాలని ప్రయత్నిస్తుంది. వాళ్ళ విలాసాలకు ఆమె అంత రాయంగా వుందని తలచిన గురవయ్య రఘులు విచిత్రమైన పరిస్థితులలో పదిమంది సమక్షంలో ఆమెకు పిచ్చి పట్టిందని అన్యాయంగా రుజువుచేసి బలవంతంగా ఆస్పత్రిలో చేరుస్తారు. సమయానికి ఆమె భర్త రామచంద్రరావుకూడా వూర్లో లేడు.

ఊరినుండి తిరిగివచ్చిన రామచంద్రరావును గురవయ్య మాయ మాటలతో నమ్మిస్తాడు. ఆయన దిగులుతో ఆఫీసు, యింటి వ్యవహారాలు చూసుకోవటంలో పూర్తిగా ఉదాసీనత వహిస్తాడు. ఈ అవకాశం కోసమే యెదురుచూస్తున్న రఘు, గురవయ్యలు ధనలక్ష్మి కొడుకు రాజును అడ్డం పెట్టుకుని విచ్చలవిడిగా డబ్బు ఖర్చుపెట్టి యింటిని ఫ్యాక్టరీని అప్పుల పాలుచేస్తారు. విషయం తెలుసుకున్న రామచంద్రరావు కుమిలిపోతాడు. అప్పు చెయ్యటంలో హామీ పత్రంమీద సంతకం చెయ్యటంవలన రఘు, గురవయ్యల బ్రతుకులుకూడా యిరుకున పడ్డాయి.

పతనమయ్యే ఆ యింటి పరువు ప్రతిష్ఠలు నిలబెట్టగలిగే ఒక మనిషి ధనలక్ష్మి ! .... పాపిష్టివాళ్ళచేత పిచ్చిదానిలా నిరూపించబడ్డ ధనలక్ష్మి ఆ కుటుంబ మర్యాదని ఎలా నిలబెట్టింది ? కళ్ళు మూసుకుపోయి ఒళ్ళు మరచిన ఆ కుటుంబ సభ్యులు ఎలా దారిన పడ్డారు ?....

... వీటికి సమాధానం వెండిమీద చూడండి.

❋ పాటలు ❋

పాట నెం. 1

రచన : ఆచార్య ఆత్రేయ
పాడినవారు : పద్మశ్రీ భానుమతి

పల్లవి : శ్రీరామచంద్రాలాలీ
శ్రీ సుగుణసాంద్రాలాలీ
నీ నీలికనులకు నిదురరావాలి
నీ ముద్దు మోమపుడు చూడాలి, చూడాలి ॥శ్రీరామ॥

చరణం : నీపేరు వంశాన్ని పెంచేదిరా
అది నీతోటి దినదినము ఎదగాలిరా
నీ నవ్వే ఈ ఇంటి వెలుగేనురా
అది నిండుగా నూరేళ్ళు వుండాలిరా ॥శ్రీరామ॥

చరణం : వయసున్ననాడే అనురాగము
వయసయిన కొలదీ అనుబంధము
పసిపాపకూ నీకు యేముంది భేధము
అద్దాన జాబిల్లి మనకు శృంగారము ॥శ్రీరామ॥

పాట నెం. 2

రచన : ఆచార్య ఆత్రేయ
పాడినవారు : పద్మశ్రీ భానుమతి

పల్లవి : కోతినుంచి పుట్టాడు మానవుడు
ఆ గుణములు అందుకే మానడు మారడు నేటికి వీడు ॥కోతి॥

చరణం ; తోకను తొలిగిస్తే వానరుడే నరుడేనని
దేవుడు తలచాడు, కానీ
బుద్ధికి తోకలు పుట్టుకురాగా
నిరాశ చెంది ధరాతలంలో
దశావతారలెత్తాడు.... ॥కోతి॥

చరణం : చేపగ పుట్టి వేదాలు తెచ్చాడు
తాబేలుగ వచ్చి కొండను ఎత్తాడు "కుండ కాదురా కొండ"
వరాహ రూపాన భూమిని కాచాడు
నారసింహుడై వామనుడై పరసురాముడై ఫలితంలేక
శ్రీరాముడై చిక్కులపాలై చివరికి కోతే దిక్కన్నాడు
॥కోతి॥

పాట నెం. 3

రచన : ఆచార్య ఆత్రేయ

పాడినవారు : పి. సుశీల

పల్లవి : పచ్చిగా చెప్పాలంటే చచ్చిపోతున్నా....ఆఁ....ఆఁ
నీ వెచ్చదనంకోసం రోజూ వచ్చిపోతున్నా ॥పచ్చిగా॥

చరణం : నువ్వు రావు వెన్నెలొచ్చింది
వెన్నెలొచ్చి రెచ్చగొట్టింది
రెచ్చిపోతే రేయి నవ్వింది
ఆ నవ్వుతో నా కేడుపొచ్చింది
ఇంతలో....
మబ్బు వేసింది మెరుపు మెరిసింది
వాన కురిసింది ఒళ్లు తడిసింది
లోన రగిలింది హాహా....ఊహు.... ॥పచ్చిగా॥

చరణం : నమ్మకం లేకుంటే. నా కళ్ళలోకి చూడు
అదీ చేత కాకుంటే కాసేపు ఆగు
నీకు నాకు మధ్యనున్న అడ్డులన్ని తీసేస్తా

జనం : తీసెయ్....తీసెయ్....తీసెయ్....
ఇప్పుడైనా గుండెలోన చప్పుడేదో వింటావా
ఒప్పుకుంటావా ॥పచ్చిగా॥

పాట నెం. 4

రచన : ఆచార్య ఆత్రేయ

పాడినవారు : పద్మశ్రీ భానుమతి

సాకీ : చావే ఎరుగని ఇంటినుంచి
ఆవాలు తెమ్మన్నాడట బుద్దుడు – అలాగే
మచ్చుకు యే పిచ్చీలేని – ఒక
మనిషిని చూపండి ఈనాడు

పల్లవి : పిచ్చి పిచ్చి పిచ్చీ
రకరకాల పిచ్చి - ఏ
పిచ్చీ లేదనుకుంటే
అది అచ్చమైన పిచ్చి ॥పిచ్చి॥

పల్లవి : మనసుంటేనే పిచ్చి
మతి వుంటేనే పిచ్చి
మంచితనం అన్నిటినీ మించిన పిచ్చి ॥పిచ్చి॥

చరణం 1 వెర్రి మొర్రిగా ప్రేమించడము కుర్రవాళ్ళ పిచ్చి
కస్సు బుస్సుమని ఖండించడము కన్నవాళ్ళ పిచ్చి
భక్తి పిచ్చి ముక్తి పిచ్చి విరక్తి పిచ్చీ
పదవుల పిచ్చి పెదవుల పిచ్చి మధువుల పిచ్చి ॥పిచ్చి॥

చరణం 2 చీకటి వెలుగులు కష్ట సుఖాలు
సృష్టించడమే దేవుడి పిచ్చి – ఆ
దేవుడికోసం దేవులాడటం మనుషుల పిచ్చి ॥పిచ్చి॥

చరణం 3 ఉన్నవాడికి యింకా యింకా కావాలని పిచ్చి
వాడిని లేనివాడిగా చేయాలని లేనివాడికి పిచ్చి
ఉన్నది లేదు లేనిది వుంది అన్నది పిచ్చి
నేనన్నది పిచ్చని అన్నవారికే వున్నది పిచ్చి ॥పిచ్చి॥

పాట నెం. 5 రచన : కె. అప్పలాచార్య
పాడినవారు : యస్. పి. బాలసుబ్రహ్మణ్యం, జానకి

అతను ; వాసంతీ మై డార్లింగ్
పూబంతీ మై డార్లింగ్

ఆమె : ఏ. వి. రావ్ మై డార్లింగ్

అతను : ఓయ్

ఆమె : ఎక్కడున్నావ్

అతను : ఇక్కడే ఇక్కడే రా....రా

పల్లవి ఆమె : కలవక కలవక కలిశాము
ప్రేమ కడలిలో తడిశాము

అతను : వదలక వదలక ఇద్దరము
కలిసీ మెలసీ ఉందాము ॥కలవక॥

చరణం 1 ఆమె : అందాలా జీవనదీ – ఈ
సముద్ర రాజును చూసినది

అతను : మనసే పొంగి కలిసినది – నా
మమతే తానై నిలిచినది

ఆమె : వలపే వెచ్చని వెన్నెలగా

అతను : నా ముఖమే చక్కని చంద్రుడుగా

ఆమె : నిన్నే వలచీ పిలిచితిని

అతను : నీవే నేనని తలచితిని ॥కలవక॥

చరణం 2 అతను : ఒడ్డున పడిన చేపవలె
తృళ్ళెను మనసు ఈనాడు

ఆమె : తిండికి యేడ్చే పాపవలె
ఏడ్చెను వయసు ఛీ పాడు

అతను . నిమ్మకు పోసిన నీరువలె

ఆమె : దానిమ్మకు కట్టిన తాడువలె

ఇద్దరూ : ఒకరికి ఒకరై బ్రతికేము – మన
బ్రతుకే పండుగ చేసేము ॥కలవక॥

పాట నెం. 6

రచన ; ఆచార్య ఆత్రేయ

పాడినవారు ; పద్మశ్రీ భానుమతి

పల్లవి : వెయ్యర భన్నా – వెయ్యన్నా !
దెబ్బకు దెయ్యం వదలాలన్నా !
వెయ్యేళ్ళదాకా పిచ్చి తడాఖా
గుర్తుండాలిర గురవన్నా
గురవన్న ! బ్రహ్మన్న ! గువ్వల చెన్నా !

చరణం 1 ఆడదాని రాజ్యమని అక్కసే పడతారు
అందితే జుట్టు అందకపోతే కాళ్లే పడతారు
ఎవడికాడు యెదటివాణ్ణి దించమంటాడు
ఇల్లుగుల్ల చేసైనా యేలాలంటాడు
పిచ్చోళ్ళెవరో మంచోళ్ళెవరో తేలాలంటాను.... వెయ్

చరణం 2 కుడితే తేలంటారా ?
కుట్టకుంటే కుమ్మర పురుగంటారా ?
పెడితే తల్లంటారా ?
పెట్టకుంటే పూసర వెల్లంటారా ?
తోడు దొంగలు కలిసారు
దోచుకు తింటున్నారు
తోకలు కత్తించేస్తా
పిచ్చి పిచ్చి అన్నారా పుచ్చె పగలగొట్టేస్తా
చర్మ మొలిచి చెప్పులు కుట్టి చెవులకు తగిలిస్తా
ముసుగులోన గుద్దులాటలింక సాగవు
మోసాలు వేషాలు యింక చెల్లవు.... వెయ్

★

న టీ న టు లు

గుమ్మడి	పద్మశ్రీ భానుమతి	సాక్షి రంగారావు
సత్యనారాయణ	భారతి	యస్. వి. జగ్గారావు
రాజబాబు	రమాప్రభ	బాలకృష్ణ
శ్రీధర్	మణిమాల	మోహన్‌దాసు
అల్లు రామలింగయ్య	ఛాయాదేవి	సువాసు
రావు గోపాలరావు	గిరిజారాణి	రాంబాబు
పొట్టి ప్రసాద్	బేబీ సరళ	సంజీవి
		రాధాకృష్ణ
		ఖలీల్ ఖాన్

స్క్రీన్-ప్లే-దర్శకత్వం :
పి. చంద్రశేఖరరెడ్డి, బి. ఏ.

సంగీతం :
కె. వి. మహదేవన్

నిర్మాతలు :
జె. ఎ. రామసుబ్బయ్య
జి. ఈశ్వరయ్య

ఆంధ్ర : శ్రీ కుమారస్వామి పిక్చర్సు   సీడెడ్ : విజయలక్ష్మి   నైజాం : అల్లైడ్ ఫిలింస్